పోడూరి శ్రీనివాస్ రావుకు ఎక్సలెన్సీ అవార్డు

పురస్కారాన్ని అందజేస్తున్న తిప్పవాన్ కమ్యూనికేషన్ నిపుణురాలు చెర్రీ

తెలుగు యూనివర్సిటీ, మార్చి 4: ప్రముఖ కవి, రచయిత, చిత్రకారుడు రివర్స్‌రైటింగ్ నిపుణుడు డాక్టర్ పోడూరి శ్రీనివాస్ రావుకు ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ప్రగ్యాన్ స్కోర్ మోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో థాయిలాండ్‌లోని పట్టయ నగరంలో జరిగిన అంతర్జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో 2025కుగాను థాయ్‌లాండ్ టాప్ ఎక్సలెన్సీ అవార్డు, ఐ స్టార్(లండన్) అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. థాయిలాండ్‌కు చెందిన ప్రముఖ పర్యాటక సంస్థ అధినేత్రి తిప్పవాన్, కమ్యూనికేషన్ నిపుణురాలు చెర్రీ చేతుల మీదుగా పురస్కారాలకు బుధవారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నట్లు శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పెన్సిల్, ఆక్రలిక్ కలర్స్‌తో చిత్రించిన ప్రముఖుల చిత్రాల ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను తిప్పవాన్, చెర్రీలు సంయుక్తంగా ఆవిష్కరించారని ఆయన పేర్కొన్నారు.

వన్య ప్రాణుల రక్షణ కోసం పాటుపడాలి

వ్యాసరచన పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థికి బహుమతి అందజేస్తున్న జూ క్యూరేటర్ వసంత

చార్మినార్, మార్చ్ 4: వన్య ప్రాణుల సంరక్షణకు విద్యార్థి దశ నుంచే అడుగులు వేయాలని జూపార్క్ క్యూరేటర్ వసంత అన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ జులాజికల్ పార్క్‌లో నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్‌పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూరేటర్ వసంత మాట్లాడుతూ.. పర్యావరణంలో భాగమైన వన్య ప్రాణులు జీవజాతి మనుగడకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. వన్య ప్రాణులు నశిస్తే పర్యావరణ అసతుల్యత ఏర్పడుతుందన్నారు. వన్య ప్రాణుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు.అనంతరం జూపార్కులో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు క్యూరేటర్ వసంత బహుమతులను అందించి ప్రోత్సహించారు. నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో వైల్డ్‌లైఫ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న విద్యార్థులతో కలిసి సరీసృపాల అవగాహన సదస్సు, హౌస్ మ్యూజియం ఉచిత రోడ్ ట్రైన్ రైడ్ లో విద్యార్థులతో కలిసి జూ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యూరేటర్ ఎం. బ రోహా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హకీం పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకనుగుణంగా అభివృద్ధి

అంబర్‌పేట, మార్చి 4: అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. నల్లకుంట డివిజన్ టీఆర్టీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అమ్మ వారి దేవాలయం, స్థానికంగా ఉన్న పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను కాలనీవాసులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. గుడి నిర్మాణానికి కావాల్సిన సహకారం అందజేస్తానని చెప్పారు. కొన్ని సూచనలు కూడా చేశారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి పార్కు చుట్టూ ప్రహరీ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని తెలిపారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, నాయకులు నరేశ్, భాస్కర్‌గౌడ్, స్వప్న, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

టీఆర్టీ కాలనీ పార్కు అభివృద్ధి పనులను పరిశీస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన బద్రుద్దీన్

బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు బద్రుద్దీన్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. రంజాన్ సందర్భంగా సిబ్బందితో పండ్లు తెప్పించి.. ఇఫ్తార్ ఇచ్చారని కేసీఆర్ ఇఫ్తార్ ఇవ్వడం పట్ల జీవితంలో మరచిపోలేనిదని అన్నారు. పార్టీకోసం కష్ట పడ్డవారికి సముచిత స్థానం తప్పక ఉంటుందని కేసీఆర్ తెలిపినట్లు చెప్పారు.

– అబిడ్స్, ఫిబ్రవరి 4

తాగు నీటి, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

హౌసింగ్ సొసైటీలో నీటి సరఫరా, డ్రైనేజీ పైప్‌లైన్లను ఏర్పాటు చేయాలని ఎస్ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు

సుల్తాన్ బజార్,మార్చి 4. గచ్చిబౌలి టీఎన్జీవో మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీలో నెలకొన్న తాగు నీటి, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ కార్యదర్శి ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ డి మాండ్ చేశారు. మంగళవారం సొసైటీలో నల్ల కనెక్షన్లలో ప్రెషర్ పెంపు, నూతన డ్రైనేజీ పైపులైన్ల వ్యవస్థ ఏర్పాటు తదితర సమస్యలపై హెచ్ఎండబ్ల్యూ ఎస్ ఎస్ బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని ఆయన టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ కస్తూరి వెంకటేశ్వర్లు, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బీ జనరల్ మేనేజర్ ఖాదర్ లతో కలిసి సొసైటీ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హౌసింగ్ సొసైటీ కాలనీలో తాగునీటి, లో ప్రెషర్, డ్రైనేజీ వ్యవస్థ సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని అన్నారు. టీఎన్జీవో సంఘం వినతి మేరకు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెంటనే స్పందించి టీఎన్జీవో కాలనీ సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా నూతన డ్రైనేజీ లైన్ల ఏర్పాటు చేయించడం, నల్ల కనెక్షన్లు ద్వారా సరఫరా అవుతున్న నీటి ప్రెషర్ పెంపు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో టీఎన్జీవో సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఛే నంబర్ ఫ్లైఓవర్ కింద అగ్నిప్రమాదం

ఎగసిపడుతున్న మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

అంబర్‌పేట, మార్చి 4: అంబర్‌పేట ఛే నంబర్ ఫ్లైఓవర్ కింద నిర్మాణ సామగ్రి ఉంచడం కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్టోర్ రూమ్(షెడ్డు)వద్ద మంగళవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. ఇనుప రేకులతో ఏర్పాటు చేసిన స్టోర్ రూమ్‌కు వెల్డింగ్ చేసే క్రమంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. అందులో ఉన్న ప్లాస్టిక్ వైర్లు, కలర్, ఆయిల్ డబ్బాలు అంటుకొని పెద్ద శబ్దాలు వచ్చాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

స్మార్ట్ డస్ట్ బిన్‌లు..

బస్తీలలో చెత్తను తరలించడానికి జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. మంగళవారం కార్వాన్ నియోజకవర్గంలోని పలు డివిజన్లో ఏర్పాటుచేసిన స్మార్ట్‌డస్ట్ బిన్లను ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అధికారులతో కలిసి పరిశీలించారు. చెత్త నిండిన వెంటనే డస్ట్ బిన్‌ల నుంచి అధికారులకు హారన్ వెళ్తుందని అన్నారు. దీంతో అధికారులు చెత్తను తరలించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. – మెహిదీపట్నం

సూర్య ధనంజయ్‌కు 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

సుల్తాన్‌బజార్, మార్చి 4: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సాహిత్యవేత్త, సీనియర్ ప్రొఫెసర్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ ను ఈ ఏడాది రాష్ట్రం నుంచి ఒక్కరికే ఇచ్చే అవార్డు 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్ 2025' ఉత్తమ మహిళా పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అడ్జస్టేషన్ ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్ జస్టిస్ వామన్‌రావు దేశ్పాండే, అమెరికా దేశ చికాగో స్టేట్, అమీర్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ చైర్మన్ ఫరూక్ అలీ ఖాన్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది ఇట్టా ఉదయశ్రీ తదితరుల చే తుల మీదుగా ఈనెల 7వ తేదీన కోఠి లోని యూనివర్సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేస్తారని తెలిపారు.

హరనాథ్ సమగ్ర కవిత్వ సంపుటి ఆవిష్కరణ

కవిత్వ సంపుటిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

రవీంద్రభారతి, మార్చి 4: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ , హైదరాబాద్ పాత నగర కవుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కోరుప్రోలు హరనాథ్ సమగ్ర కవిత్వ సంపుటి ఆవిష్కరణ, శ్రీ వేమిరెడ్డి నరసింహారెడ్డికి అంకితోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి కోరుప్రోలు హరనాథ సమగ్ర కవిత్వం సంపుటిని శ్రీ వేమిరెడ్డి నరసింహారెడ్డి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వాణీదేవి మాట్లాడుతూ కవి హరనాథ్ అనేక కవితా సంపుటిలు రచించారని కొనియాడారు.భవిష్యత్‌లో మరిన్ని మంచి పుస్తకాలు రాయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.ఎన్ . బాలాచారి, ప్రముఖ కవి నాళేశ్వరం శంకర్, డా.కాంచనపల్లి, ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మాక్స్‌మ్స్ బేకర్స్ ఐస్ క్రీమ్ దుకాణంలో తనిఖీలు

అంబర్‌పేట, మార్చి 4: అంబర్‌పేట ఛే నంబర్‌లో గల బేకరి పై ఈస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఫ్రిడ్జ్‌లో ఉంచిన పాడైపోయిన, గడువు ముగిసిన కూల్ కేక్‌లను గుర్తించి షాంపిళ్లను సేకరించారు. మాక్స్‌మ్స్ బేకర్స్ ఐస్ క్రీమ్ పేరుతో ఉన్న బేకరీలో పాడైపోయిన కూల్ కేక్‌లను ఆఫర్ల పేరుతో విక్రయిస్తున్నారనే సమాచారం ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందింది. దీంతో మంగళవారం టాస్క్‌ఫోర్స్ ఎస్సై కరుణాకర్, జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోన్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి తదితరులు తమ సిబ్బందితో కలిసి ఈ బేకరీ పై దాడులు చేసి లోపలు తనిఖీలు నిర్వహించారు. ఫ్రీజర్‌లో ఉన్న పాడైపోయిన కూల్ కేక్‌లను గుర్తించి షాంపిళ్లను సేకరించారు.

రామ్‌రెడ్డి మహిళా కళాశాల వార్షికోత్సవాలు

సమావేశంలో మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి

కాచిగూడ, మార్చి 4: రానున్న రోజులు మహిళల వేనని, మహిళలు రాజకీయాల్లో మరింతగా రాణించాలని శాంత బయోటెక్నిక్ వ్యవస్థాపకుడు ఐ.వరప్రసాద్‌రెడ్డి అన్నారు. నారాయణగూడ లోని రాజా బహదూర్ వెంకట్‌రామ్‌రెడ్డి మహిళాకళాశాల వార్షికోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వరప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ చట్టసభల్లో మహిళల ప్రాధాన్యత మరింతగా పెరగాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులకు మొదటి గురువు తల్లిదండ్రులని, సమాజాభివృద్ధి కోసం తమవంతు బాధ్యతగా పాలుపంచుకోవాలని ఆయన కోరారు. మహిళలు 33% రిజర్వేషన్ల కోసం కాకుండా సమానవత్వం కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, బెస్ట్ పర్ఫార్మెన్స్ సర్టిఫికెట్స్, రోలింగ్ కప్పులు, క్యాష్ ప్రైస్ లు, వరప్రసాద్‌రెడ్డి అందజేశారు.

పాతనగరం అభివృద్ధికి పదివేల కోట్ల ప్యాకేజీ కేటాయించాలి

సుల్తాన్ బజార్ మార్చి 4: పాతనగరం అభివృద్ధికి పదివేల కోట్ల ప్యాకేజీని రాబోయే బడ్జెట్ సమావేశాల్లోనే కేటాయించాలని సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం నిర్వహించిన సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ సమావేశానికి హాజరైన జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ.. చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, చౌమొహల్లా ప్యాలెస్, గోల్కొండ, సాలార్జంగ్‌మ్యూజియం, కులీ కుతుబ్ షాహి టూంబ్స్ వంటి చారిత్రక ప్రదేశాలు నామమాత్రంగా పర్యాటకులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. వీటి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీ కేటాయించా లని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాలనీ రవాణాకు అసౌకర్యంగా ఉండడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం పదివేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాల ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజులో ఉద్యమాలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జీవిటల్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. నాగేశ్వర్, ఎల్. కోటయ్య, ఎం. మీనా, ఎం. శ్రావణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరప్రసాద్ సంస్కరణ సభ

క్రీస్తు శేషులు డాక్టర్ ఈశ్వర చారి, సుశీల దంపతుల ఏకైక కుమారుడు వెంకట వరప్రసాద్(51) సమాజానికి అందించిన సేవలు చిరాస్మరణీయమని బి.ఎస్.ఎఫ్ విశ్రాంత ఉద్యోగి కొల్లోజు గోవిందాచారి అన్నారు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్ లో వరప్రసాద్ సంస్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందా చారి, శ్రీనివాస్, అరుణశ్రీ, ఉమాశ్రీ, కరుణశ్రీ, జయశ్రీ, పద్మశ్రీ, తో పాటు కుల బాంధవులు పి.దేవేంద్రచారి, పోతులూరిచారి, మల్లయ్య చారి, గోవిందమ్మ, యాదమ్మ, చింతోజు శ్రవణ్ కుమార్, కిరణ్ కుమార్ పాల్గొని వరప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు.

– కాచిగూడ, మార్చి 4

ప్రాణం తీసిన సరదా..

కాచిగూడ, మార్చి 4: కాబోయే భార్యను ఆటపాటించడానికి వేసుకున్న ఉరితాడు బిగిసిపోయి ఓ క్యాబ్ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. సీఐ చంద్రకుమార్, ఎస్ఐ నరేశ్ వివరాల ప్రకారం.. తిలక్ నగర్‌కు చెందిన గ్యార ఆదర్శ్ (25) క్యాబ్ డ్రైవర్. వచ్చే నెలలో వివాహం ఉంది. అయితే ఆమెను ఆట పట్టించడానికి సోమవారం అర్ధరాత్రి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఐరన్ బాక్స్ వైర్ తో ఉరేసుకుంటున్నట్లు సరదాగా కాబోయే భార్యను భయపెట్టాలని అనుకున్నాడు. ఇదే క్రమంలో ఫోటో తీసి కాబోయే శ్రీమతికి పంపాడు. పొరపాటుగా వైరు ఆదర్శ్ మెడకు బిగుసుపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవడంతో అతను అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఆదర్శ మృతితో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న కాచిగూడ ఎస్సై నరేశ్ మృతదేహాన్ని ఉస్మానియా దావకానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాత నేరస్తుడు అరెస్టు

- బండ్లగూడ పరిధిలో భూ కబ్జాలు, ఫోర్జరీ, హత్యాయత్నాలతో కలిపి 21 కేసులు
- పెండింగ్ లో ఉన్న 11 నాన్ బెయిలే బుల్ వారెంట్లు

అలీబిన్ మహమూద్ జాబ్రీ అలియాస్ అలీ జాబ్రీ

చార్మినార్, మార్చ్ 4: నగర కమిషనర్, రాచకొండ పోలీస్ కమిషనర్ పరిధిలోని పలు పోలీస్ బ్రే షన్ల లో నిందితుడిగా మోదైన పాత నేరస్తు న్ని సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అ దుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందే శ్రీనివాస్ రావు తెలిపిన ప్రకారం.. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే అలీ బిన్ మహమూద్ జాబ్రీ అలియాస్ అలీ జాబ్రీ పై బండ్లగూడ పరిధిలో భూ కబ్జాలతోపాటు బెదిరింపులు, ఫోర్జరీ, హత్యాయత్నం లతో కలిపి 21 కేసులు ఉన్నట్లు తెలిపారు. 11 నాన్ బెయిల్ బుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొన్ని సంవత్సరాల నుంచి తప్పించుకు తిలుగుతున్న నిందితు నిపై విశ్వాసనీయ సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని బండ్లగూడ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

వేర్వేచోట్ల ఇద్దరు అదృశ్యం

కాచిగూడ, మార్చి 4: పనికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి ఒవ్యక్తి అదృశ్యమయ్యాడు. కాచిగూడ ఎస్ఐ నరేశ్ వివరాల ప్రకారం నెహ్రూనగర్‌కు చెందిన సలావుద్దీన్ పెయింటర్. గత నెల 25వ తేదీన పనికి వెళుతున్నానని భార్యకు చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో కలత చెందిన భార్య మైరున్నీసా మంగళవారం కాచిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని ..

చదువుకోడానికి స్నేహితుల ఇంటికి వెళ్లిన ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఎస్ఐ రవికుమార్ తెలిపిన ప్రకారం ఎంసీ హెచ్‌క్వార్టర్స్ కు చెందిన బండారి ప్రవంతి(19)ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. నేటి నుంచి ఇంటర్ పరీక్షలు జరుగ నున్నందున చదువుకోడానికి స్నేహితుల ఇంటికి వెళుతున్నానని తల్లికి చెప్పిన ప్రవంతి ఇప్పటికీ రాకపోవడంతో మంగళవారం రాత్రి తల్లి దుర్గాబాయి కాచిగూడ పోలీసులు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గోరటి వెంకన్నకు సన్మానం

గోరటి వెంకన్నను సన్మానిస్తున్న అథితులు

సుల్తాన్ బజార్,మార్చి 4: కవి కోకిల దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితి పొనక కనకమ్మ ఆశయ సాధన సమితి జయంతి ఉత్సవాల సభను మంగళవారం రాజబహదూర్ వెంకటరామిడ్డి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి సభా అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పొనక కనకమ్మ,దువ్వూరి రామిరెడ్డి పేరిట సాంస్కృతిక సంగీత సాహిత్య అవార్డులను ప్రదానం చేశారు. రచయిత పద్య కళాపరిషత్ అధ్యక్షుడు మెట్టు రాంచంద్రప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరెటి వెంకన్న, ఆంధ్ర చరణ్‌సింగ్, చుండూరు రంగారావు, రిటైర్డ్ ఐఏఎస్ పి.రవికుమార్, ప్రొఫెసర్ వైబి. సత్యనారాయణలకు అవార్డులను ప్రముఖ రైతు నాయకుడు మాజీ మంత్రి వడ్డే శోభనాధీశ్వర్రావు, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ పి.వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ మేకపాటి రామ్మోహన్‌రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, కె.శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కొండా లక్ష్మీకాంత్రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బీఎస్ఎన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

గన్‌ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాశ్ భీష్మతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

ఆబిడ్స్ మార్చి 4: గోషా మహల్ నియోజకవర్గం గన్ ఫౌండ్రి డివిజన్ పరిధిలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులను కార్పోరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ బిష్టతో కలిసి గోషా మహల్ ఎమ్మెల్యే టి రాజాసింగ్ ప్రారంభించారు. ఇసామియా బజార్‌లో రూ. 8.50 లక్షలతో 3 సిసి రోడ్డు పనులు,కోఠి ఆంధ్ర బ్యాంకు వద్ద రూ.12 లక్షలతో వాటర్ పైప్ లైన్‌పనులు, గన్ ఫౌండ్రి లోరూ.7.8 లక్షలతో సీసీ రోడ్డు పనులు, భారతీయ విద్యా భవన్ జర్మన్ బేకరీ వద్ద రూ.11 లక్షలతో డ్రైనేజీ లైన్ పనులు, నేతాజీ నగర్ కాలనీలో ఐదు లక్షలతో డ్రైనేజీ పైప్ లైన్ పనులు, బిర్లా మందిర్ లో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులు, చౌదరి బాగ్‌లో రూ. 4.60 లక్షలతో కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాకేశ్, వివేక్, జ్ఞానేశ్వర్, నిర్మల్, సంజయ్ గనాటే,నితిన్, దీపక్, విజయ్ సింగ్, రాజేశ్, రంజిత్, సురేశ్, రంజిత్ ప్రకాశ్, దేవరాజ్, అజయ్ తుల్సన్, శైలేందర్, శ్యామ్ నాయుడు, ఫసి, మల్లేశ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫాటో ఎగ్జిబిషన్..

నేటి సాంకేతికను అందిపుచ్చుకొని యువ ఫొటోగ్రాఫర్లు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టీ గంగాధర్ అన్నారు. మంగళవారం మాసబ్ ట్యాంక్ లోని జేఎన్ఏఎఫ్ఏ యూనివర్సిటీ ఆడిటోరియంలో కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ ఫొటోగ్రఫీ విభాగం ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న చతుర్ వింశతి క్రాఫ్ట్స్ 2025 ఫొఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన సినిమాటోగ్రాఫర్ ఎం. వి. రఘు. ఫిల్మ్ డైరెక్టర్ వీరశంకర్, వర్సిటీ రిజిస్ట్రార్ జీ మధుకర్, సినీమా టోగ్రాఫర్ వింద, ప్రిన్సిపాల్ ఎం.ఎల్. ఆనంద్ రావు, ఏ.ఆర్ కమల్‌రాయ్‌లతో కలిసి ప్రారంభించారు.

– సుల్తాన్ బజార్, మార్చి 4

ఆరెకటిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రవీంద్రభారతి,మార్చి 4: రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఆరె కటిక కులస్తులు ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోక అన్ని రంగాలలో వెనుకబడిపోయారని తెలంగాణ ఆరె కటికం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెకోలేకర్ శ్రీనివాస్ అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరెకటిక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.200కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర